విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



ముగిసిన మండలి ఎన్నికలు ఎవరికి వారు గెలుపు ధీమా

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ఎమ్మెల్సీ ఎన్నికలు సజావు గా ముగిశాయి. పోలింగ్ ఇక ఎవరి అంచనాలు వారివే.. గతంలో శాసన మండలి ఎన్నికలను ఇంత గట్టిగా తీసుకోలేదు. అధికార పార్టీ ఈ సారి చాలా గట్టిగా పోటీ ఇచ్చింది. ఇంతకీ తొలి ప్రాధాన్యత ఎవరికీ ఇచ్చారు. ఇదే ఇప్పుడు నగరం లో చర్చ..గెలుపు దీమాలో వైసీపీ తమకే ఎక్కువ ఎక్కువ ఓట్లు పోలయినట్లు, టిడిపి, పిడియఫ్ శ్రేణులు తమ సంప్రదాయ ఓటు ఎక్కడికి పోలేదంటున్నారు. మోడీ చరిష్మా తో తమకు ఎక్కువ ఓట్లు బీజేపీ నేతలు అంటున్నారు. ఇది ఇలా ఉంటే నెల్లూరు లో జిల్లా వ్యాప్తంగా జరిగిన పట్టభద్రుల లో భారీగా వైసీపీ కే ఓట్లు పడినట్లు సమాచారం. మునుపెన్నడూ లేని విధంగా ఈ దఫా అధికార వైసీపీ అభ్యర్థికి పట్టభద్రులు ఓట్లు వేశారని ప్రచారం జోరుగ సాగుతోంది. అదేమీ లేదు ప్రభుత్వ వ్యతిరేకత ఈ ఎన్నికల్లో బయట పడింది. చాలా మంది టీడీపీ కి ఓట్లు వేశారని పలువురు ప్రముఖులు అంటున్నారు. నిరంతరం ప్రజా సమస్య లు నిరుద్యోగ సమస్యలపై గత15సంవత్సరాలనుండి పోరాడుతున్న వారం మేమే అని వామపక్ష నేతలు అంటున్నారు. ఇక మా ప్రధాని మోడీ పాలన వైపు యువత మేధావి వర్గాలు మొగ్గు చూపుతున్నారని, బీజేపీ కి పట్టభద్రుల అందరు తమకే వేశారని కమల నాథులు అంటున్నారు. ఇలా ఎవరి ధీమా లో వారు ఉన్నారు. కాగా కొన్ని సంస్థల వారు ఎక్కువ శాతం పట్టభద్రుల ఓట్లు నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల పరిధిలో జరిగిన పోలింగ్ లో పెద్ద ఎత్తున్న వైసీపీ అభ్యర్థి శ్యాంప్రసాద్ రెడ్డి కి ఓట్లు వేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇతర పార్టీల వారు కుడా పార్టీ పక్కన పెట్టి వ్యక్తి గత పరిచయాలు శ్యాంప్రసాద్ రెడ్డి కి ఉండటం తో అనేకమంది అయన వైపే మొగ్గు చూపినట్లు కూడా చర్చసాగుతోంది. అయితే ప్రస్తుత నెల్లూరు జిల్లాలో ఉన్న శాసనసభ్యులలో వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు శ్యాం ప్రసాద్ రెడ్డికి వ్యతిరేకంగానే ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద ఈనెల 16వతేదీ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యే వరకు ప్రజలలో ఈ ఉత్కంఠం నెలకొని ఉంటుంది.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర- నెల్లూరు: కలిగిరి మండల కేంద్రమైన కలిగిరిలోని ఎపి మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో 15 వ తేది బుధవారం నుండి జరగవలసిన పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్టు సెంటర్ ప్రిన్సిపాల్ ఎ. శ్రీని వాసులు, డి. ఓ షఫి అహ్మ ద్, స్పెషల్ ఆఫీసర్ ఎం. వెంకట్రావ్ తెలిపారు. ఈ పరీక్షకు 274 మంది విద్యార్థులు హాజరు అవుతారని వీరిలో జూనియర్ ఇంటర్ 151 మంది, సీనియర్ ఇంటర్ 123 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రవేట్ గా వ్రాసే విద్యార్థులు కూడా ఉన్నారు. పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు మాస్క్ తప్పని సరిగా ధరించాలని సెల్ ఫోన్స్ పరీక్ష హాల్ లోకి అనుమతి లేదని ప్రిన్సిపాల్ తెలిపారు.

భూములు అన్యాక్రాంతం పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: కొత్తూరు అంబాపురం ప్రాంతం లోని నవాజ్ ఖాన్ పేటలో, ముస్లిం మైనార్టీల భూములను పలువురు అన్యాక్రాంతం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ముస్లిం ప్రజా సంఘాల సమైక్య నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఆ సమైక్య అధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ జియా వుల్ హక్ మాట్లాడుతూ ఆ భూమి తన ముస్లిం మైనార్టీలకు సంబం ధించిందని గతంలో బ్రిటీష్ ప్రభుత్వం రికార్డు చేసిందని తెలిపారు. తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడిగా ఉన్నప్పుడు ఆ భూములు తమ ముస్లిం మైనార్టీవేనని మద్రాస్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. సుమారు వంద సంవత్స రాల చరిత్ర ఆ భూములకు ఉందని తెలిపారు. సంబం ధిత అధికారులు ఈ భూములపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పటాన్ ఆసిఫ్, షబ్బీర్, రెహమాన్, షఫీ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియేట్ పరీక్షలకు పగడ్బందీ ఏర్పాటు: ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా భద్రతపై జిల్లా పోలీసు అధికారులతో యస్.పి విజయ రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంటర్మీడియేట్ పరీక్షలకు పగడ్బందీగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 82 సెంటర్లలో మార్చి 15 నుండి 4 వరకు ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. విద్యార్థులను ఉదయం 8.30 గంటల నుండి 9 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారు. 9 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోరని, దయచేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రు లు ఈ విషయాన్ని గమనించి నిర్ణీత సమయంలోపు హాజరు కావాలన్నారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్ నుండి పరీక్ష పేపర్లు కేంద్రాలకు తరలించుట, సమాధాన పత్రాలు తీసుకెళ్లే వరకు సమీక్షించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవకత వకలకు అవకాశం లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడుట, బయట వ్యక్తులు ఉండకూడదన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎలాంటి స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులతో పాటు పరీక్షా కేంద్రం వద్ద విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బందికి కూడా మొబైల్ ఫోన్స్, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేదన్నారు. పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతారణంలో నిర్వహించేందుకు అన్ని విభాగాల సమన్వయంతో పరీక్షా కేంద్రాలు సందర్శించి కనీస సౌకర్యాలు, సిసి కెమెరాలు ఉండేలా ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేలా సంబంధిత పోలీసు అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఎవరైనా చిట్టీలు, మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర- చిట్రగుంట: ఈనెల14వతేదీ నుండి బోగోలు మండలంలో నిర్వ హి స్తున్న జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్ర మంలో భాగంగా మండ లం లోని అంబేద్కర్ గురుకుల పాఠశాల అన్ని అంగనవాడి కేంద్రాలు, కళాశాలల్లో19 సంవత్స రాలలోపు వయస్సు కలిగిన 9300 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారని కోవూరు పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి సీమాతబసం తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా కోవూరు పల్లి గిరిజన కాలనీలోని అంగనవాడి కేంద్రం గురుకుల పాఠశాలలలో జరిగిన కార్యక్రమాలను కావలి డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ ఓడాక్టర్ బ్రిజిత తనిఖీ చేశారు. మండలంలో10,117 మందికి నులి పురుగుల మందులు అందించాల్సి ఉండగా ఇంతవరకు 9300 మందికి పంపిణీ చేశామని ఈనెల18న మ్యాప్ అప్డేట్ కింద మిగిలిన వారికి కూడా మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్ర మం లో వైద్య సిబ్బందితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, కళాశాల ప్రిన్సిపాల్ ఉన్నారు.

22న శోభకృత్ ఉగాది ఉత్సవం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: రాష్ట్రీయ స్వయంసేవక సంఘం నెల్లూరు నగర ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన శోభకృత్ ఉగాది ఉత్సవ పథ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సతీష్, రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక విఆర్ హైస్కూల్ గ్రౌండ్ లో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభ మవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఏపీ ప్రాంత ప్రచారక్ ఆదిత్య విజయవాడ నుంచి రానున్నారని తెలిపారు. నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

విద్యార్థులకు నులి పురుగు మందులు పంపిణీ

విశాలాంధ్ర -కలువాయి : జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా కూల్లూరు పీహెచ్ కలువాయి పీహెచ్ వారు కలువాయి లోని అంగన్వాడి కేంద్రాలు, కలువాయి లోని పాఠశాలలో, బీవీఎస్ఆర్ జడ్పీ హైస్కూల్‌లో నులి పురుగుల మందులు విద్యార్థులకు పంపిణీ చేశారు. డాక్టర్లు విద్యార్థులతో మాట్లాడుతూ ఒకటో సంవత్సరం నుండి 19వ సంవత్సరం వరకు పిల్లలందరూ రక్తహీనత తగ్గించుకునేందుకు ఈ మందులు వేసుకోవాలని ముందుగా రెండు చేతులు శుభ్రం చేసుకుని మందులు వేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు రామ్ కుమారి , ప్రియాంక ప్రధానో పా ధ్యాయులు సూపరు వైజరు లు సూర్య కుమారి , రఘు హెల్త్ అసిస్టెంట్ చలమయ్య, ఏఎన్ఎం సునంద, సచివాలయాల సిబ్బంది, ఆశా వర్కర్లు ఝాన్సీ, స్వాతి పాల్గొన్నారు.

విశాలాంధ్ర -లింగసముద్రం: 14 జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భం గా లింగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగనవాడి పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆల్బెండర్ జోస్ మాత్రలు పంపిణీ చేశారు. మొత్తం 45 అంగన్వాడీ కేంద్రాలు, 54 పాఠశా లలో 7180 మంది చిన్నారులకు ఉండగా 6057 మంది చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రమేష్ ప్రధానోపాధ్యాయులకు కె ప్రకాష్ రావు, వైద్య సిబ్బంది అంగనవాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల నిరసన దీక్షలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కందుకూరు: అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు కోరుతూ ఈనెల 15,16,17 తేదీల్లో విజయవాడలో జరుగ నున్న నిరసన దీక్షలు విజయ వంతం చేయాలని అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నాయకులు బోయపాటి శ్రీను మరియు సీపీఐ కందుకూరు నియోజకవర్గ కార్య దర్శి బి సురేష్ బాబు కోరారు. మంగళవారం కందుకూ రు కోటా రెడ్డి భవన్‌లలో జరిగిన విలేకరుల సమావేశంలో సురేష్ బాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి డిపాజిట్ల సొమ్ము చెల్లించి సంపూర్ణ న్యాయం చేస్తామని వాగ్దానం చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరాల కాలం గడుస్తున్నా ఇప్పటికీ న్యాయం చేయలేక పోయారని ఎద్దేవా చేసారు. అధికారమే ధ్యేయంగా అగ్రిగోల్డ్ బాధితులకు వాగ్దానాలు గుప్పించిన సీఎం వాటిని అమలు చేయకపోతే వచ్చే ఎన్నికల్లో గద్దె దించడం ఖాయమని హెచ్చరించారు. అగ్రిగోల్డ్ ఆస్తులను అమ్మి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అగ్రిగోల్డ్ ఆస్తులను అగ్రిగోల్డ్ యాజ మాన్యం గుట్టు చప్పుడు లేకుండా అమ్మకాలు చేస్తుంటే సీఎం చోద్యం చూస్తున్నారన్నారు. చనిపోయిన కుటుంబాలకు కనీసం ఎక్స్ గ్రేషియో కూడా చెల్లించడం లేదన్నారు. పదివేలు, ఇరవై వేల రూపాయల లోపు డిపాజిట్ దారులకు వారి డిపాజిట్ల సొమ్ము చెల్లిస్తామని చెప్పిన సీఎం వారికి పూర్తి స్థాయిలో చెల్లించ లేదన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేసి బాధితులకు పూర్తి న్యాయం చేయాలని కోరుతూ అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 15,16,17 తేదీల్లో జరుగనున్న నిరసన దీక్షలు,17 న సత్యాగ్రహంలో ఏజెంట్స్ తో పాటు కష్టమర్స్ కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని కోరారు.ఈ సమావేశంలో అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బెజవాడ సుబ్బారావు,కొత్తురి వెంకటేశ్వర్లు, అత్తంటి శివకృష్ణ, దొడ్డప నేని రమేష్ బాబు,కల శెట్టి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

మంత్రి అప్పలరాజు ను కలిసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రసన్న

విశాలాంధ్ర -నెల్లూరు: రాష్ట్ర మత్స్య శాఖ, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్ శాఖ మంత్రి సిదిరి అప్పల రాజును మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మంగళవారం విజయ వాడ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కొద్ది సేపు మత్స్య కారులు సమస్యలు పట్ల మాట్లాడు కొన్నట్లు సమాచారం.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం: డివిజనల్ అధికారి

విశాలాంధ్ర- నెల్లూరు: అల్లూరు పరిధి లో గల అన్ని పంచాయతీల కార్యద ర్శిలతో కావలి డివిజనల్ పంచాయతీ అధికారి ఆదినారాయణరావు మంగళ వారం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పంచాయతీలలో ఇప్పటివరకు 64 శాతం మాత్రమే ఇంటి పన్నులు వసూలు చేయడం జరిగిందని ఇంకా సుమారు 15 లక్షలు బకాయిలు ఉన్నందున 100 శాతం ఇంటి పన్నులు మార్చ్ నెల ఆఖరు లోగా పూర్తి చేయాలని ఒక్కొక్క పంచాయతీ కార్యదర్శి వద్ద ఎంత బకాయిలు ఉన్నాయో రివ్యూ చేశారని, అంతే కాకుండా నాన్ టాక్స్ కలెక్షన్స్ ఇంటి కుళాయిలకు సంబంధించిన షాపులకు, చేపల చెరువులకు సంబంధించిన బకాయిలు కూడా పెండింగ్ ఎక్కువగా ఉన్నాయని , లైబ్రరీ సెస్ కూడా పెండింగ్ ఎక్కువగా ఉందని ప్రత్యేక దృష్టి పెట్టి బకాయిలు లేకుండా వసూలు చేసి ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలని ఆదేశించారు. పంచాయతీలలో ఉన్న ఎస్ డబ్ల్యుపిసి షెడ్లు అన్నింట్లో కూడా ఫంక్షన్ లోకి తీసుకోవచ్చి రెవెన్యూ బాగా జనరేట్ అయ్యేలాగా చూడాలని అందుకు సంబంధించిన మౌలిక వసతులు అన్నీ కూడా అందుబాటులో ఉన్నాయా.. లేవా ? అని లోతుగా రివ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, పిఓపిఆర్డీలు , ఇవో పిఆర్ అండ్ ఆర్‌డి పాల్గొన్నారు.

2217 మందికి నులిపురుగుల మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర- అనుమ సముద్రంపేట: ఏఎస్ పేట మండలంలోని చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం 2217 మంది పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసినట్లు డాక్టర్ లు తెలిపారు. జాతీయ నులి పురుగులు నిర్మూలన కార్యక్ర మంలో భాగంగా చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1- 19 సంవత్స రాలు గల అంగన్వాడీ, పాఠశాల, ఐటిఐ కళాశ్యాల , స్కూల్స్ కు వెళ్లని పిల్లల కు అల్ బెండ జోలు మాత్రలు పంపిణీ పి. రాంతునిస బేగం, జ్యోతి రాణి ఆధ్వర్యంలో జరిగింది. చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో లో గల పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో 2345 మంది పిల్లలకు గాను 2217 పిల్లలకు మింగించారు. మిగిలిన పిల్లలకు ఈ నెల 18 వ తేదీన మాపాప్ డే న వేస్తారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, షఫీ. సలోమి, సూపర్ వైజర్ మరియు వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులి పురుగు మందులు పంపిణీ

విశాలాంధ్ర- నెల్లూరు: జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా కొండాపురం పరిధిలో ని 13 సచివాలయం లలో ఉన్న అన్ని స్కూల్స్, కాలేజ్, అంగన్వాడీ సెంటర్స్, ప్రైవేట్ స్కూల్స్‌లో పిల్లల అంగన్వాడి కేంద్రాలు, లోని పాఠశాలలో, జడ్పీ హైస్కూల్, నందు నులిపురుగుల మందులు విద్యార్థు లకు పంపిణీ చేశారు. డాక్టర్లు విద్యార్థులతో మాట్లా డుతూ ఒకటో సంవత్సరం నుండి 19వ సంవత్సరం వరకు పిల్లలందరూ రక్తహీనత తగ్గించు కునేందుకు ఈ మందులు వేసుకోవాలని ముందుగా రెండు చేతులు శుభ్రం చేసుకుని మందులు వేసు కోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బ్రహ్మయ్య, తహశీల్దారు బ్రహ్మయ్య, డాక్టర్ నసురుద్దిన్, డాక్టరు చందనప్రియ, సీహెచ్‌వోఎస్ చెంచు రామయ్య, పిహెచ్ఎన్ ఐ. పద్మావతి సూపరువైజర్సు, ఎఎన్ఎంలు, ఎడబ్ల్యుడబ్ల్యు ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

పంట దిగుబడిపై సర్వే

విశాలాంధ్ర-ముత్తుకూరు: పంట దిగుబడి పై సమగ్ర సర్వే నిర్వహించేందుకు ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం గ్రామానికి చెందిన దార మల్లికార్జున పొలంలో మంగళవారం అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ శివ శంకర్ మూర్తి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బలరాం, జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు పంట దిగుబడి పై సర్వే నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రతి ఏడాది మండలంలోని కొందరి రైతుల భూములలో వేసిన పంటను ఐదు ఇంటూ ఐదు విస్తీర్ణంలో పండిన పంటను ప్రత్యేకంగా కోసి అందులోని ధాన్యాన్ని దులిపి దానిని తూ కం వేస్తారన్నారు. ప్రస్తుతం దా రా మల్లికార్జున పొలంలో సాంబ మసూరి వరి రకం వే సిన దాన్యం 21 పాయింట్ 900 గ్రాములు ఉందని, ఈ లెక్కన తీసుకుంటే ఎకరాకు నాలుగు పుట్ల ధాన్యం ఆ రైతుకు పండిందని, ఆ చుట్టుపక్కల వారికి కూడా ఇదే విధంగా పండిందని తాము ఒక అంచనాకు వస్తున్నామని వారు తెలిపారు. కృష్ణపట్నం గ్రామం వ్యవసాయ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

నెల్లూరు రైల్వే స్టేషన్ ఆధునికీకరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు సరవేగంగా జరుగుతున్నాయి.ఐఐటీ -మద్రాస్ ఫౌండేషన్ ద్వారా స్టేషన్ డిజైన్ రుజువు తనిఖీ చేశారు. స్టేషన్ భవనం తూర్పు, పడమర రెండు వైపులా శంకుస్థాపన పనులు జరుగుతున్నాయి. భారతీయ రైల్వేలు సొగసైన ఫీచర్లతో ప్రపంచ స్థాయి సౌక ర్యాలను అందించడానికి "రైల్వే స్టేషన్ల ప్రధాన అప్‌గ్రేడేషన్" ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను చేపట్టింది. అప్‌గ్రేడేషన్ కోసం ఎంచుకున్న స్టేషన్‌లలో నెల్లూరు స్టేషన్ ఒకటి. ఈ స్టేషన్ గ్రాండ్ ట్రంక్ మార్గంలో ఉంది. ఇది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ముఖ్యమైన నగరాలలో ఒకటి. స్టేషన్‌లో క్రమంగా పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని, స్టేషన్‌లో భవిష్యత్ ప్రయాణీకుల అవసరాలను కూడా తీర్చడానికి పనులు ప్రణాళిక చేయబడ్డాయి.నెల్లూరు స్టేషన్ అప్‌గ్రేడేషన్ పనికి ఇపిసి మోడ్‌లో ఇచ్చారు. ఎస్‌సిఎల్ ఇన్‌ఫ్రాక్ట్ లిమిటెడ్ హైదరాబాద్ దీన్ని మే, 2024 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని ప్రకారం, పూర్తిస్వింగ్‌లో పని జరుగుతోంది. ప్రారంభించడానికి, సైట్ కార్యాలయాలు, కాంక్రీట్ టెస్టింగ్ ల్యాబ్, మెటీరియల్‌లను పేర్చ డానికి నిల్వ షెడ్‌ల ఏర్పాటు ఇప్పటికే పూర్తయింది. స్టేషన్ కు ఆధునిక దృక్పథాన్ని అందిం చడానికి, కొత్త స్టేషన్ భవనం సౌందర్య రూపకల్పన కూడా తయారు చేశారు. ఐఐటీ - మద్రాస్ ద్వారా ప్రూఫ్-చెక్ చేశారు. ఇంకా, రైల్వే కోర్ట్, జీఆర్‌పి పనితీరు కోసం తాత్కాలిక షెడ్ల నిర్మాణం కార్యాలయాలు పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించారు. అదనంగా శాశ్వత కోర్టు భవనానికి శంకు స్థాపన చేయడంతో పాటు తవ్వకం పనులు పునాదులు, అడుగులు పూర్తయ్యాయి. ప్రస్తు తం స్తంభాల శంకుస్థాపన జరుగు తోంది. భవిష్యత్ ప్రయాణీకుల అవస రాలను తీర్చడానికి, ప్రస్తుత భవనంలో మార్పులతో పాటు, స్టేషన్‌కు ఇరువైపులా అదనపు పొడిగింపులను కూడా నిర్మిస్తున్నారు. దీనికి సంబంధించి, తూర్పు వైపు స్టేషన్ భవనం యొక్క పునాదుల శంకుస్థాపన కోసం తవ్వకం పనులు పూర్తయ్యాయి. అదేవిధంగా, పశ్చిమ వైపు పొడిగింపు పనుల కోసం, పాత నిర్మాణా లను కూల్చి వేసి కొత్త స్టేషన్ భవనానికి మార్గం సుగమం చేశారు. అంతేకాకుండా ఆ స్థలం లో పునాదుల శంకు స్థాపనకు మార్గం

సుగమం చేస్తూ తవ్వకం పను లు కూడా పూర్త య్యాయి.కొత్త స్టేష న్ భవనం ప్లాట్‌ఫారమ్ లపై పూర్తి కవర్‌తో ప్రయా ణికులకు అన్ని సీజ న్ లలో రక్షణ కల్పి స్తుంది. దీనిని నిర్మిం చడం కోసం, ప్లాట్‌ఫా రమ్ నెం. 1పై 8 సంఖ్యల సీవోపీ పీఠశా లల నిర్మా ణం, పీఎఫ్ నెం.2-3లో 8 నెంబర్స్ సీవోపి పీఠశాలలు, సీఎఫ్ -4లో 12 నెంబర్సు సీవోపీ పీఠశాలల నిర్మా ణం పూర్తయింది. కవర్-ఓవర్-ప్లాట్‌ఫారమ్‌ల మరింత కల్పన పురోగతిలో ఉంది.ఏకంగా6 లక్షల లీటర్ల సామర్థ్యంతో గ్రౌండ్ లెవల్ రిజ ర్వాయర్ నిర్మాణానికి తవ్వకం, పునాదుల శంకుస్థాపన పనులు కూడా పూర్తయ్యాయి. నెల్లూరు స్టేషన్‌లో ప్రారంభమైన అప్‌గ్రేడేషన్ పనులను ప్రణాళి కాబద్ధంగా దశలవారీగా చేపట్టడం వల్ల ప్రయాణీ కులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చేస్తున్నట్లు ఎస్‌సీఆర్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు.అప్‌గ్రేడేషన్ పనులు రైలు విని యోగ దారులకు అతుకులు లేని అనుభ వాన్ని అందించడానికి ఆధునిక సౌకర్యాలతో స్టేషన్‌కు సౌందర్య రూపాన్ని ఇస్తాయని ఆయనపేర్కొన్నారు.

ఎంఈఓకి ఎడ్యుకేషన్ యాక్ట్ రిజిస్ట్రేషన్ పై వినతి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్(అపుస్మా) రాపూరు యూనిట్ వారు రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ కు సంబంధించి రిజిస్ట్రేషన్ కోసం 2 రోజులు గడువు పొడిగించాలని మండల విద్యాశాఖాధి కారి శ్రీనివాసులుకు జెమ్స్ పాఠశాల కరస్పాండెంట్, రాపూరు యూనిట్ అధ్యక్షులు మునీంద్రా రెడ్డి, సింహపురి పాఠశాల కరస్పాండెంట్ మహేశ్వరరెడ్డి, జీపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, మాధవ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న కుమార్, బిక్షపతి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఈశ్వర్ వినతి పత్రం అందించారు.

అడ్డుకున్న అజీజ్ పై కేసు పెడితే...
విద్యావంతులను బెదిరించిన సీఐపై ఎన్ని కేసులు పెట్టాలి?

- టీడీపీ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: న్యాయం కోసం వాడాల్సిన చట్టాన్ని సీఐ తన వ్యక్తిగత స్వార్థం కోసం వాడుకున్నారు.. సీఐ గా కొనసాగే అర్హత నాయక్ కు లేదని, మాజీ మంత్రి పీఏ గా పనిచేసుకోవాలని టిడిపి అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ అన్నారు. నెల్లూరు లోని జిల్లా టిడిపి కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ ఖాన్ మాట్లాడుతూ గత 15 రోజుల నుంచి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల ప్రక్రియలో నిమగ్నమై విరోచితంగా పనిచేసిన టిడిపి కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియలో అబ్దుల్ అజీజ్ పై కేసు అని ఈరోజు వార్తా పత్రికలో చూడడం దురదృష్టకరమైన వార్త అన్నారు. ఆయనపై 290, 353 సెక్షన్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయటం దారుణమని అక్కడ జరిగిన సంఘటనకు ప్రత్యక్ష సాక్షి తానేనని మీడియా ముందుకు వచ్చానని తెలిపారు. బూత్ ల విభజన లో గందరగోళ పరిస్థితులు ఏర్పడడంతో బీద రవిచంద్ర, అబ్దుల్ అజీజ్ లు పరిశీలిస్తున్న సమయంలో సిఐ నాయక్ రావడంతోనే మరిన్ని గందరగోళ పరిస్థితులు సృష్టించారన్నారు. ప్రతిపక్ష పార్టీలో ఉన్నతమైన పదవిలో ఉన్నారని కూడా చూడకుండా బీద రవిచంద్ర కు వేలు చూపించి మాట్లాడారని అబ్దుల్ అజీజ్ ను 'రావయ్యా పోవయ్యా..' అంటూ అవహేళన చేసి మాట్లాడారని తెలిపారు.ఓటింగ్ శాతం పెంచాల్సిన పోలీసులు మొబైల్ ఫోన్ తెచ్చారన్న నెపంతో ఓటర్లను చీదరించు కుంటున్నారని గెటవుట్ అంటున్నారని అది చూసిన అబ్దుల్ అజీజ్ ఖండించారన్నారు. ఉన్నత విద్యావంతులను బెదిరించడాన్ని ఖండించిన అబ్దుల్ అజీజ్ పై కేసు పెడితే బెదిరించిన సిఐ పై ఎన్ని కేసు పెట్టాలని ప్రశ్నించారు. పేదలకు ఉపయోగ పడాల్సిన, న్యాయం కోసం వాడాల్సిన చట్టాన్ని తన వ్యక్తిగత స్వార్థం కోసం వాడుకున్నారని, సిఐ రాములు నాయక్ సీ ఐ గా కొనసాగే అర్హత లేదని మాజీ మంత్రి పిఏ గానో అనుచరుడు గానో కొనసాగాలని హితవు పలికారు.సీఐ వ్యవహార శైలి మార్చుకోవాలని హితవు పలికిన అబ్దుల్ అజీజ్ పై కేసు పెట్టడం దారుణమని దీన్ని ఎలా ఎదుర్కోవాలో టిడిపి నాయకులకు తెలుసని న్యాయస్థానంలో పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మేకల నరేంద్ర రెడ్డి, కనపర్తి గంగాధర్, దత్తాత్రేయ, దారా మల్లి, అస్లాం, ఎం. సీ సుబ్రహ్మణ్యం, నాగరాజు, మనోజ్ పాల్గొన్నారు.

ముద్ర శిశు రుణాలపై రాజ్యసభలో ప్రశ్నించిన ఎంపీ బీద

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాజ్యసభలో బీద మస్తాన్ రావు ముద్ర శిశు రుణాలపై ఆర్థిక మంత్రిని ముద్ర శిశు రుణాల కోసం వడ్డీ రాయితీ పథకం ఫీచర్ల వివరాలు దాని కింద పంపిణీ చేయబడిన మొత్తం మొత్తం లబ్దిదారు ల సంఖ్య రాష్ట్రం,యూటీ వారీగా వాటి వివరా లుఈ విషయంలో తీసుకోవలసిన ఇతర ప్రతిపాదిత చర్యల వివరాలు తెలపాలని ఆర్థిక మంత్రిని ప్రశ్నించారు.ఆర్థిక మంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రి డా. భగవత్ కరడ్ సమాధానమిస్తూ ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా అర్హత కలిగిన రుణగ్రహీతలకు 12 నెలల వ్యవధిలో పీఎంఎంవై కింద శిశు రుణాలను సత్వరమే తిరిగి చెల్లించిన వారికి భారత ప్రభుత్వం 2 శాతం వడ్డీ రాయితీపై పథకాన్ని అమలు చేసిందని, చిన్న రుణగ్రహీత లు తమ రుణాలను అందించడానికి లాక్‌డౌను తర్వాత వారి వ్యాపారాలను పునఃప్రారంభిం చేందుకు వీలుగా వారికి మద్దతు నిచ్చేందుకు ఈ పథకం రూపొందించ బడిందని తెలిపారు. కోవిడ్19 రెగ్యులేటరీ ప్యాకేజీకి భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనుమ తించిన ప్రకారం వారి సంబంధిత బ్యాంకులచే మారటోరియం అనుమతించబడిన రుణ గ్రహీతల కోసం12 నెలల వ్యవధి వరకు అంటే సెప్టెంబర్ 01, 2020 నుండి ఆగస్టు 31,2021 వరకు మారటోరియం వ్యవధి పూర్తయిన తర్వాత పథకం ప్రారంభించారని, ఇతర రుణగ్రహీతల కోసం, ఈ పథకం జూన్ 01, 2020 నుండి మే 31, 2021 అమలులో ఉందని తెలిపారు. రూ. 636.90 కోట్లను స్కీమ్ అమలు ఏజెన్సీ అయిన స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సభ్య రుణ సంస్థలకు 3.16 కోట్లకుపైగా రుణ ఖాతాలకు అర్హత కలిగిన రుణగ్రహీతకు తదుపరి క్రెడిట్ కోసం పంపిణీ చేసిందని ఆర్థిక మంత్రిత్వ శాఖలో రాష్ట్రమంత్రి డాక్టరు భగవత్ కరడ్ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని కొండ సముద్రం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు కొండసముద్రం గ్రామానికి చెందిన తాటిపర్తి అశోక్ నయోమి దంపతులు రోజూ కూలి పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తూ ఉండేవారు. రోజూ మాదిరిగానే అశోక్ దంపతులు కూలీ పనులకు వెళ్లారు. ఇంటి దగ్గర ఎవరు లేని సమయంలో విద్యుత్ తీగలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. చుట్టుపక్క గ్రామస్తులు వచ్చి ఫైర్ ఇంజన్ కి సమాచారం అందించగా అప్పటికే పూరిల్లు పూర్తి గా కాలిపోయినట్లు తెలిపారు. కట్టు బట్టలతో మిగిలిన కుటుంబీకులను ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అక్రమ మట్టి తవ్వకాలు

విశాలాంధ్ర -ఉదయగిరి: పట్టణ సమీపంలోని పెద్ద చెరువు నుంచి భారీగా అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. మంగళవారం యథేచ్ఛ గా అక్రమ మట్టి తవ్వకాలు జరుగు తున్నాయని స్థానిక నీటిపారుదల శాఖ ఏఈ విక్రమ్ కు సమాచారం రావడంతో అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్నారు. అనంతరం సంఘటన స్థలం నుంచి జెసిబి ట్రాక్టర్లను తీసుకొని పరారయ్యారు. అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చట్టపరమైన కఠిన చర్యలు చేపడతామని ఏఈ హెచ్చరించారు. అప్పుడప్పుడు స్పందించిన అధికారి పార్టీ నేతల అండతో కొందరు అక్రమ మట్టి తవ్వకాలతో లక్షలాది రూపాయల సంపాదిస్తున్నారు మట్టిని రియల్ ఎస్టేట్ వెంచర్లకు నూతన గృహ నిర్మాణ బేస్ మట్టాల కోసం అక్రమంగా మట్టి తరలించి లక్షల ఐదు రూపాయలు సంపాదిస్తున్నారు. మండలంలో ఏ చెరువు నుంచి మట్టి తోలేందుకు అనుమతులు లేవు. రాజకీయ నాయకుల అండతో యథేచ్ఛగా అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. అధికారులు దాడులు చేసి అడ్డుకున్న సెలవు దినాల్లో భారీగా జెసిబి లు ట్రాక్టర్లతో తో మట్టిని యదేచ్ఛగా తవ్వి తరలిస్తున్నారు. మట్టి మాఫియా చెలరేగి అప్పుడప్పుడు దాడులకు కూడా తెగబడుతున్నారు. సమాచారం అందడంతో వోల్టా చెచట్టాన్ని తుంగలో తొక్కి చెరువులలో పెద్ద పెద్ద కోతులు తయారయ్యి రానున్న వర్షాకాలానికి ఒక చుక్క నీరు కూడా చెరువులో నిలిచే పరిస్థితి లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పట్టపగలే వదల సంఖ్యలో ట్రాక్టర్లు పట్టణంలో అధిక వేగంతో అధిక ట్యాంక్ పైనుంచి బస్టాండ్ సెంటర్ నుండి పట్టణంలోకి వెళుతుండటంతో పలువురు వివిధ ప్రాంతాల నుంచి బస్టాండ్ కు వచ్చిన ప్రయాణికులు పడిపోతున్నారు. కొందరు డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ కూడా లేకపోవడం శోచనీయం. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

1-19 మధ్య సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నులిపురుగుల నిర్మూలనకు1-19 సంవత్స రాల వయసు లోపు ఉన్నపిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబు పిలుపు నిచ్చారు. మంగళవారం నెల్లూరు నగరం లోని దర్గామిట్టలోని డి.సి.ఆర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ చక్రధర్ బాబు పాల్గొని విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే చేతులను శుభ్రం చేసుకునే విధానం వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు దేశ వ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. 1-19 సంవత్సరాల వయసులోపు ఉన్న పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయడం వల్ల ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా పిల్లల్లో రక్త హీనత నివారణకు ఉపయోగపడుతుందని చెప్పారు. నులి పురుగు లు నివారణ ద్వారా ఆరోగ్యం మెరుగు పడుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వున్న అన్నీ స్కూల్స్ లోనూ, అంగన్వాడీ కేంద్రాల్లో వున్న 5.30 లక్షల మంది పిల్లలకు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలు ఇస్తున్నారన్నారు. జాతీయ వ్యాప్తంగా పోలియో నిర్మూలనకు ఏవిధమైన కార్యక్రమాలను నిర్వహిస్తామో అదే విధంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విద్యా శాఖల ఆధ్వర్యంలో నులి పురుగులు నివారణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తు న్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియో గించు కొని జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో విద్య, వైద్య ప్రమాణాల్లో జిల్లా ముందంజలో వుందని, రానున్న రోజుల్లో సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి బడికి దూరంగా వున్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేలా చర్యలు తీసుకో వాలన్నారు. విద్య పరంగా ప్రభుత్వం అందిస్తున్న అవ కాశాలను, సదుపాయాలను విద్యార్థు లందరు సద్వి నియోగం చేసుకొని మంచి పౌరులుగా ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ పిల్లలు నులి పురుగుల బారిన పడకుండా ఉండేందు కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీ ఆరు నెలలకు ఒకసారి డీవార్మింగ్ డే నిర్వహించి 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు డీవార్మింగ్ టాబ్లెట్స్ అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష ఏపిసి ఉషారాణి, విద్యాశాఖ ఏడి నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయమ్మ, డాక్టర్ సుధీర్ పాల్గొన్నారు.

సమావేశాలలో పార్టీపై వెంకటగిరి,రూరల్ ఎమ్మెల్యేల తిరుగుబాటు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పై తిరుగుబాటు ప్రకటిం చిన నెల్లూరు రూరల్, వెంకటగిరి ఎమ్మెల్యేలు కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రామ నారాయణరెడ్డి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యారు. పార్టీపై తిరుగుబాటు నేపథ్యంలో ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకారని అందరూ భావించారు. అయితే వీరు మాత్రం అందరూ అంచనాలు తలకిందులు చేస్తూ సమావే శాలకు హాజరయ్యారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాత్రం సోమవారమే నెల్లూరులోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి తాను సమావేశాలకు హాజరవుతున్నట్లు ప్రకటించారు. అంతే గాక నియోజకవర్గానికి చెందిన సమస్యలపై సభలో గళమెత్తుతానని స్పష్టం చేశారు. వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామ నారాయణరెడ్డి మాత్రం ముందుగా ప్రకటించకుండా మంగళవారం సభకు హాజరయ్యారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాత్రం ఎప్పటిలాగే తాను కూర్చునే సీటులోనే కూర్చున్నారు. శ్రీధర్ రెడ్డి కూర్చునే సీటు టీడిపి సభ్యులకు సీట్లకు దగ్గరగా ఉంటుంది. ఆనం రామనారాయణరెడ్డి మాత్రం ఇది వరకు కూర్చునే కుర్చీ కాకుండా టిడిపి సభ్యులకు దగ్గరగా ఉండే మరో సీట్లో కూర్చున్నారు. సభలో ఈ ఇద్దరు ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం వస్తుందా? రాదా అనేది తెలియాల్సి ఉంది. ఒక సారి మాట్లాడే అవకాశం వస్తే ఏం మాట్లాడతారు అన్న దానికి వైసీపి ఎమ్మెల్యేల ప్రతి స్పందన ఎలా ఉంటుంది? అనేది చర్చనీయాంశంగా మారింది. ఈ ఇద్దరు తిరుగుబాటు ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకుని అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఏమైనా వ్యాఖ్యలు చేస్తారా? అనేది కూడా చూడాల్సి ఉంది.

నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండ లంలోని 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను వైద్యాధి కారులు పంపిణీ చేశారు. ఏఎస్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో వైద్యాధికారి సురేష్ బాబు మాత్రల పంపిణీ నిర్వహించారు .ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎస్ పేట మండలంలో 6311 మంది 19 ఏళ్ల లోపు పిల్లలు ఉండగా 6184 మందికి మాత్రలు పంపిణీ చేసి మింగించామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో, ప్రాథమిక పాఠశాలలో ,ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు మిన్ గించామని తెలిపారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు అర మాత్ర ఆ పై వారికి ఒక మాత్ర మింగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు తో పాటు డాక్టర్ మంజులమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం

- మాజీ జడ్పి చైర్మన్ చెంచల బాబు యాదవ్

విశాలాంధ్ర-ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మాజీ జెడ్పీ చెంచల బాబు యాదవ్ అన్నారు . మంగళవారం ఆయన ఓ ప్రకటన లో పేర్కొన్నారు. రాష్ట్రంలో జరిగిన ఉపాధ్యాయ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో భారీగా దొంగ ఓట్లు నమోదు చేసుకుని వేసు కోవడం నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనపై అన్ని వర్గాలలో పూర్తి వ్యతిరేకత ఉందన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగిన ఈ ప్రభుత్వాన్ని ప్రజలు కూకటవేళ్లతో రగిలిస్తారని పలికారు. దొడ్డి దారిన ఎన్నికల్లో గెలవాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. దొంగ ఓట్లు నకిలీ ఓట్లు తో గెలవాలని పిరికిపంద చర్య అనే అభివర్ణించారు. రాష్ట్రంలో బహిరంగంగా దొంగ ఓట్లు వేస్తున్న ఎన్నికల కమిషనర్ ప్రేక్షక పాత్ర వహించిందని భయపడ్డారు. టిడిపి బలపరిచిన పట్టభద్రుల ఉపాధ్యాయుల శాసన మండి సభ్యులు విజయం సాధిస్తారన్నారు.

నులి పురుగులను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: కడుపులో పెరిగే నులిపురుగులను నివారించి ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వలేటి వారిపాలెం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. నేటినుండి ఈ నెల 18వ తేదీవరకు జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భం గా డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళ వారం మండలంలో ఉన్న అంగన్వాడీ కేంద్రా లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, చుండి ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్ బెండో జోల్ మాత్రలు మింగించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ కొన్ని ప్రోటో జోవన్లు పిండోత్పత్తి ద్వారా ప్రేగులలో నులిపురుగుగా మార్పు చెంది పోషక ఆహార పదార్థాలను వ్యర్థ పరచడం వల్ల మనిషి రక్తహీనత బారిన పడేఅవకాశం ఉందని అన్నారు. ఇలాంటి అనీమియా వ్యాధి సోకిన ప్రతిఒక్కరిలో నులిపురుగుల ప్రభావం ఎక్కువ గా ఉంటుందన్నారు. నులిపురుగుల ప్రభావం జీవన మనుగడను ప్రశ్నార్థకంగా చేస్తుండడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ నులిపురుగుల నివారణకు ఆల్ బెండోజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రతి విద్యార్థి ఆల్బెండోజోల్ మాత్రలు వాడి తమ ఆరోగ్యం కాపాడుకోవాలని చూచించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న పాఠశాలలో నేడు 6152మంది విద్యార్థుల కు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీ హెచ్ ఓ శివరామయ్య, పీ హెచ్ ఎన్ నవమని, సూపర్వైజర్లు, ఏఎన్ ఎం లు, ఎం ఎల్ హెచ్ పీలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జెన్‌కో బూడిద పడి రోగాలు వస్తున్నాయి..

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఏపీ జెన్‌కో బూడిద చెరువులో నుండి గాలికి ఎగిరి తమ నివా సాలపై పడుతోందని అందు వల్ల తమకు రోగాలు వస్తున్నా యని దేవర దిబ్బ గిరిజన కాలనీవాసులు బూడిద చెరువు వద్ద జరుగుతున్న పనులను అడ్డుకున్న సంఘటన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ తమ గిరిజన కాలనీని అనుకుని ఏర్పాటు చేశారని, అయితే నిర్మాణ సమయంలో ఈ బూడిద చెరువు వల్ల ఎలాంటి హాని ఉండదని తమను మభ్య పెట్టారన్నారు. ప్రస్తుతం వేసవికాలం కావడం తో ఎండి పోయిన బూడిద గాలికి ఎగిరి తమ నివాసాల పై, తినే ఆహారం పై పడి అనేక రోగాల బారిన పడుతున్నా మని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు జెన్‌కో అధికారులను కలువగా అలా జరగకుండా చూస్తామంటూ సాచివేత ధోరణి వ్యవహరిస్తున్నారని తెలిపారు. దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో బూడిద చెరువు పనులను అడ్డుకోవాల్సి వచ్చిందని వారు తెలిపారు. భూములన్ని థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు వెళ్లడంతో తమకు ఉపాధి కరువైందని తమ జీవనోపాధికి నెలకు 30 కేజీల బియ్యం, 2000 రూపాయలను ఒక కుటుంబానికి ప్రతినెల జీవన భృతి కింద చెల్లించాలని వారు డిమాం డ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న జైన్‌కో అధికారులు తమ డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం తో గిరిజనులు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నెల్లూరు శివప్రసాద్, నాయకులు కోటారెడ్డి, రఘురాం, ఎంపీటీసీ సభ్యులు శివ పాల్గొన్నారు.

నులి పురుగుల నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: జాతీ య నులిపురుగుల దినోత్సవం సందర్భంగా రాపూరు మం డలం వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సిబ్బందితో రాపూరు మండల అభివృద్ధి అధికారి వీర్రాజు ఆధ్వర్యం లో రాపూరు లోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా బాలికలకు నులి పురుగుల నిర్మూలన పై అవగాహన కల్పించి ఆల్బండాజోల్ మాత్రలను మింగించారు. ఈ కార్యక్రమంలో వేపినాపి ఆరోగ్య కేంద్ర సిబ్బంది సూపర్ వైజర్ జి.లింగమూర్తి, ఏఎన్ఎం కాంతమ్మ, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయి నిలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు సిడిపిఓ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం ముంగ మూ రు లోని అంగనవాడీ కేంద్రాలను మంగళవారం మహిళా శిశు సంక్షేమశాఖ కావలి ప్రాజెక్టు అదనపు సిడిపిఓ టి. శారద సెక్టారు సూపర్వైజర్ కోటేశ్వరితో కలిసి తనిఖీ చేశారు. అంగన్వాడీకేంద్రాలలో పిల్లలు, గర్భవతులు, బాలింతలకు అందించే పౌష్టికాహారం సక్రమంగా అందించాలని పరిసరాల పరిశుభ్రతతో పాటు దస్త్రాల నిర్వహణ క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ప్రీస్కూలు పిల్లలకు ఇంటి వద్దకే విద్య ఆట పాటలతో విద్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గ్రామంలో జరుగుతున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్ర మంలో భాగంగా వైద్యసిబ్బందితో కలిసి అంగనవాడ కేంద్రంలోని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది , అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చంద్రమౌళి నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆటోనగర్ ముస్లిం మైనారిటీ స్కూలులో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు విచ్చేసిన పరవస్తు నాగసాయి సూరి మాట్లాడుతూ మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ఆధునిక ఆహారపు అలవాట్ల తో పిల్లల్లో నులిపురుగుల సమస్య ఎక్కువగా ఉన్నందున దాని నివారణ చర్యలలో భాగంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారని ఈరోజు ప్రతి అంగన్‌వాడి కేంద్రం, పాఠశాలలు, కళాశాలలో ఆల్బెండజోల్ టాబ్లెట్లు ఇవ్వడం ద్వారా నులి పురుగుల నివారణకు తోడ్పడుతాయని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ టాబ్లెట్ మింగించి పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, గ్లోబల్ విధానంలో హ్యాండ్ వాషింగ్ ఏ విధంగా చేసుకోవాలో నేర్పించి అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చంద్రమౌళి నగర్ వైద్యాధికారిణి డాక్టర్ అలేఖ్య, ముస్లిం మైనార్టీ స్కూల్ ప్రిన్సిపల్, కామేశ్వరి, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ . షేక్ రసూల్, కమ్యూనిటీ ఆర్గనైజర్ కొండాపురం వెంకటేశ్వ ర్లు, సునీత, మరియమ్మ, ఆశావాలంటీర్లు ,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నులిమేద్దాం..

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కొండాయ పాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో మంగళవారం జాతీయ నులి పురుగుల నిర్మూలనలో భాగంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ ఎ. అంకమ్మ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, బయట తిరిగే టప్పుడు బూట్లు లేదా చెప్పులు ధరించడం, మరుగుదొడ్డి వాడిన తరువాత ఏదైనా తినక ముందు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవడం తదితర మంచి అలవాట్లు అందరూ పాటించాలి. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. పిల్లలు చిన్నప్పటి నుంచి ఆరోగ్యం పై అవగాహన కలిగి వుండాలి. గోళ్ళు చిన్నవిగా, శుభ్రంగా ఉంచుకోవాలి, బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయకూడదు ఎప్పుడూ మరుగు దొడ్డిని ఉపయోగించడం. కూరగాయలు, పండ్లు శుభ్రంగా కడుక్కోవాలని మొదలైన మంచి అలవాట్లు పిల్లలు చిన్నప్పటి నుంచి తప్పకుండా అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, సంధ్యారాణి, హెల్త్ సెక్రటరీ మిరియమ్మ, విద్యా వాలంటీర్లు వినీత, రాశి, ఆశా వాలంటీర్లు సుజాత,స్వాతి పాల్గొన్నారు.

నేటినుండి ఇంటర్ పరీక్షలు

ఏర్పాట్లు పూర్తి చేశామన్న ప్రిన్సిపల్

విశాలాంధ్ర- మర్రిపాడు: మర్రిపా డు మండల కేంద్రం లోని ప్రభుత్వ జూని యర్ కళాశాల లో నేటి నుండి ప్రథమ, రేపటి నుండి ద్వితీయ ఇంటర్ పరీక్షలు జరుగ నున్నాయి. వీటికి సంబంధించి అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిం దని ప్రిన్సిపల్ హనుమంతరావు తెలిపారు. జిల్లా విద్యా శాఖ పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడిం చారు. మంగళవారం ఎస్సై విశ్వనాథ్ రెడ్డి తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రం పరిసరాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తుతో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్సై విశ్వనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఏఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి, పోలీస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నియంతలా వ్యవహరిస్తున్న నెల్లూరు కమిషనర్

- శ్రేశ్రితా టెక్నాలజీస్ ఎండి నర్మద్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత నియంతలా వ్యవహరిస్తున్నారని శ్రేశ్రితా టెక్నాలజీస్ ఎండి నర్మద్ రెడ్డి విమర్శించారు. నగరంలోని సుజాతమ్మ కాలనీలో శ్రేశ్రిత టెక్నాలజీస్ సంస్థ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ హరిత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేషన్ ఉద్యోగులు ఓటు హక్కు వినియోగిం చుకోకుండా సమావేశం ఉందంటూ ఒక సర్క్యులర్ జారీ చేశారని ధ్వజమెత్తారు. ఈ విషయం కలెక్టర్ చక్రధర్ బాబుకు తెలిసి ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆ సమావేశం క్యాన్సిల్ అయిందంటూ మళ్లీ ఒక మెసేజ్ ను పంపారని తెలిపారు. ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోకుండా అడ్డుకోవడం చట్ట విరుద్ధమని పేర్కొ న్నారు. నెల్లూరు నగరపాలక సంస్థలో అవినీతి వేళ్ళూనుకుపోయిందని పేర్కొన్నారు. బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులను దోచుకునే వారికి నెల్లూరు నగరపాలక సంస్థలో పెద్దపేట వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో ఉన్న కావలికి చెందిన ఒక ఉద్యోగి అనారోగ్యానికి గురైతే ఎన్నికల అధికారిగా ఉన్న కమిషనర్ సెలవు ఇవ్వకుండా వేధించారని పేర్కొన్నారు. ఆ ఉద్యోగి ఎన్నికల విధులు నిర్వహిస్తూ పడిపోవడంతో ఆమె నెల్లూరు ఆర్డిఓ కి సమాచారం ఇచ్చి అక్కడ నుంచి వెళ్లిపోయారని తెలిపారు. ఆర్డిఓ కలుగ జేసుకుని ఆ ఉద్యోగిని ఆసుపత్రికి తర లించారని అయితే తీసుకురావడం ఆల స్యం కావడంతో ఆ ఉద్యోగి మరణిం చాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు కమిషనర్ ఒక నియంతల వ్యవహరించి ఒక ఉద్యోగి మరణానికి కారణమయ్యారని ధ్వజ మెత్తారు. ఆ ఉద్యోగి కుటుంబానికి ఎవరు అండగా నిలుస్తారని ప్రశ్నించారు. నెల్లూరు కమిషనర్ హరిత గతంలో నెల్లూరు ఆర్డీవో గా పని చేశారని ఆ సమయంలో ఆర్డిఓ కార్యాలయం ప్రాంగణంలో అర్జీలు రాసుకుంటూ బతుకుతున్న నిరుద్యోగులను నిర్దాక్షిణ్యంగా అక్కడ నుంచి తరిమేయించారని విమర్శించారు. పలువురు నిరుద్యోగుల పొట్టలు కొట్టిన చరిత్ర నెల్లూరు కమిషనర్ హరితకు ఉందని ఆయన విమర్శించారు. అవినీతి అధికారుల పోకడలను తాను ప్రశ్నిస్తూనే ఉంటానని తెలిపారు.